RNI APTEL / 2006 / 17980

POSTAL REGD. VSP / 142 / 2018 - 2020

CHRISTAVANAADU,
P.B.No. : 2, Old Dairyfarm(Po),
Adarsh Nagar,
Visakhapatnam - 530 040.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD.NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM.
● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu
ఎడిటర్ : వై.కనకరాజు
Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513

సంపుటి Vol 13 | సంచిక No 13 | 2019 ఫిబ్రవరి February 16-28 | పేజీలు Pages 8 | వెల Rate ₹ 5




మానవ చరిత్రలో ఉన్నతంగా జీవించినవారికి అనేక రకాల బిరుదులిచ్చి సత్కరించుట ఆనవాయితి. ఒకసారి ఇవ్వ బడిన తరువాత ఇంకొక సారి ఎవరికీ ఇవ్వ లేనిది, ఇవ్వలేనటు వంటిదైన అద్వితీయ బిరుదే 'శకపురుషుడు'. అది యేసుకివ్వ బడింది. ప్రపంచం ఆమోదించింది. అట్టి శకపురుషుడైన యేసుక్రీస్తు మార్గాన్ని అను సరిస్తూ అనేకులకు ప్రకటించే భాగ్యం క్రైస్తవులైన వారికి దక్కుట దైవ సంకల్పమని మనం భావించాలి. 2లో



ఈ క్షణం ఆనందాన్ని అనుభవించకపోతే తర్వాతి క్షణం ఆనందాన్ని ఇస్తుందని ఎలా అనుకుంటావు?

**- పరిపూర్ణానంద**
కాకినాడ

దేవుడు నీకు తోడుంటే నీవుఅందరికీఇష్టుడవుగా ఉంటావు.. ఒక్క సైతాను, వాడి బిడ్డలకు తప్ప.

**- బిషప్ జాన్ పి. లాజరస్**, రాజమండ్రి





శత్రువు స్నేహితుడిలా మార డానికి ఎన్ని ఛాన్సు లైనా ఇవ్వొచ్చు. కాని, స్నేహి తుడు శత్రువుగా మారడానికి ఒక్క ఛాన్స్ కూడా ఇవ్వకూడదు.

**బెల్లకొండ శ్రీనివాస్**
'స్పీడున్నోడు' చిత్రంలో



బ్రదర్ పి.జోషి, (హైద్రాబాద్)

# దేవుని పేరట దగా!

దేవుడు హెచ్చాలి, మానవుడు తగ్గాలి. యేసు ప్రభువు వారు దేవుడైయుండి శిష్యుల పాదాలు కడిగారు. ఈ విషయాలు మనకు తెలుసు కాని దేవుని వాక్యం మన అనుదిన జీవితంలోనికి తెచ్చుకోవలసి వచ్చినప్పుడు మనము కనబడని గర్వాన్ని చూపెడుతాము. పైకి భక్తి కలిగిన వారముగానే ఉంటాము. ముఖ్యంగా దేవుని పేరట ఎంతో దగా జరుగుతుంది. భక్తి ముసుగులో వేషధారణను చూస్తున్నాము. ఈనాడు అనేకములైన పరిచర్యల్లో మనుష్యుల దగ్గర డబ్బు ఎలా దండుకోవాలి అనేదే కనబడుతోంది. కొన్ని విషయాలు వింటూ ఉంటే హృదయం చాలా బాధపడుతుంది. చొక్కా ముట్టుకుంటె స్వస్థత ఎలా జరుగుతుంది? నాలాంటివాళ్ళు ఈ విషయాలు గూర్చి కొంచెం గట్టిగా చెప్పినా, వ్రాసినా అసూయతో వ్రాస్తున్నాడు అనుకుంటారు. నేను చివరి అంకంలో ఉన్నాను. నాకు ఒకరి గురించి అసూయపడవలసిన పనిలేదు. అసూయ శరీర ఆరోగ్యానికి కూడా మంచిది కాదు అని నాకు తెలుసు. కాని దేవుని వాక్యాన్ని వక్రీకరిస్తూ స్వలాభం కొరకు మనుష్యులను ప్రలోభపెడుతున్నారు అనేదే బాధ. నజరేయుడైన యేసుక్రీస్తు నామము మన దగ్గర ఉండగా మనకు ఇంకొకటి అక్కరలేదు. యేసుక్రీస్తు నామములో ఆయన మహిమ కొరకు మనకు అసాధ్యమైన కార్యాలు కూడ చేయవచ్చు.

జనులను విభ్రాంతి పర్చుచు మనుష్యుల దగ్గర గొప్ప కార్యాలు చేయాలని కొద్దిమంది ఆశపడుతున్నారు. అట్టివారు చేసే కార్యాలను బట్టి ఇతడే గొప్పవాడని కొద్దివారు మొదలుకొని గొప్పవారి మట్టుకు ఇది దేవుని యొక్క మహాశక్తి అని భ్రమిస్తూ వారిని వెంబడించటం

ఈ దినాలలో చూస్తూ ఉన్నాము. దేవుని కార్యాలు గారడీ కార్యాలు కాదు. దేవుని కార్యము జరిగేచోట మనుష్యులు చెడుతనము మానుకొని మారు మనస్సు పొంది ప్రభువును వెంబడిస్తారు. మనుష్యులను కాదు వెంబడించేది. మన సంఘానికి వచ్చే సంఖ్యనుబట్టి మనము ఎన్నడూ అతిశయించకూడదు. ఎంతమంది మన సంఘానికి వచ్చినా వారికి సరియైన దేవుని వాక్యాన్ని బోధించి వారిని ప్రభువు దగ్గరకు నడిపించుటయే మన కర్తవ్యం. **(యేసు అనుచరులు పుస్తకంలో బ్రదర్ పి.జోషి (హైద్రాబాద్) రాసిన సంపాదకియంలో కొంత భాగాన్ని పాఠకులకు ఇలా అందించాం - ఎడిటర్)**

# బోధకుల జిలుగు వెలుగుల బట్టలు!

బోధకుల్లారా! ప్రజలకు కనబడాల్సినవి మీరు ధరించే చిత్ర విచిత్ర ఖరీదైన బట్టలా? లేక ఆత్మలను బలపరిచి బతుకులను మార్చే దేవుని మాటలా? దీనికి ఎందరు బోధకులు సంతోషంగా జవాబు ఇవ్వగలరు?

జిలుగులు వెదజల్లే బట్టలే మీకు గొప్పేమో! మన ఆహార్యం, వస్త్రధారణ సాధారణంగానే ఉన్నా.. మనం చెప్పే దేవుని మాటల సారాంశమే అందరికీ మేలు చేస్తాయన్నది మరచారా? ఏమీ లేని నాడు దేవుని వల్లే ఎదిగి.. ఎదిగిన తర్వాత గొప్పజేస్తాయన్న భ్రమతో వస్త్రధారణలు తదితరాలపై మోజు పెంచుకొంటున్న వారిది ఎట్టి స్వభావమో నేనీనాడు మళ్లీ ప్రత్యేకించి చెప్పాల్సి రావడం చాలా బాధాకరం. విశ్వాసులకు, బోధలు వింటున్న ఇతరులకు 'మాదిరి'గా మనముండాలని ఆశిస్తూ... – ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

**తెరారాధనలతో.. కార్పొరేట్ హంగులతో.. మెరిసిపోయే బోధకులున్న చోటికెళ్తున్న విశ్వాసులారా!**

# అవి సినిమాహాళ్లా? లేక చర్చిలా?
# మీరు విశ్వాసులా? లేక ప్రేక్షకులా?
## వారు సేవకులా? లేక సినీ హీరోలా?
## మీరు యేసుకి ఫాలోవర్సా? లేక సేవకుల ఫాలోవర్సా?

**జవాబు చెప్పాల్సిన తరుణమాసన్నమైంది! జవాబు చెప్పగలవారెందరు?!**

**తెరారాధనలు, గారడీ విద్యలు చేస్తూ బోధకుల ముసుగుతో భ్రమపరుస్తున్న చోట్లకి ఆరాధనలంటూ బయల్దేరుతున్న చదువుకున్నోళ్లైన విశ్వాసుల.. కాదుకాదు ప్రేక్షకుల పరిస్థితే ఇలా ఉంటే ఆమాత్రం ఈమాత్రం చదువుకున్నోళ్ల పరిస్థితేంటి? ఇక నెరా చదువులేని వారి గతి ఏంకాను? ఇత్యాది ప్రశ్నలెన్నో ఈమధ్యకాలంలోనే క్రైస్తవంలో ఉత్పన్నమౌ తున్నాయి.**

దీనంతటికి కారణం – సేవకుడంటూ బయల్దేరుతున్నవారు ఓ చోటే ఉంటూ ఇతర జిల్లాల్లోనూ తెరలపై తమ దర్పాన్ని చూపెడుతూ ప్రసంగాలు చేస్తున్న వారే అంటున్నారు ఈ సంగతులు వింటున్న, చూస్తున్న అనేకులు. సినీ ప్రేక్షకుల్లా ప్రవర్తిస్తున్న విశ్వాసుల్లారా? కాస్త ఈ సంగతులను గ్రహించండి. మీ క్రేజ్ ఆ యా బోధకులకు ఆస్తుల్ని కూర్చిపెట్టచ్చేమోగాని మనల్ని పిలిచిన దేవుని సేవకు ఏమాత్రం ఉపయోగపడట్లేదన్న నిజాన్ని గుర్తెరగండి. ఇప్పుడైనా ఆలోచించండి.. లేకుంటే ఇంకెప్పుడాలోచిస్తారు? ఇకపైనైనా మీ కుటుంబాల్లో చర్చించుకోండి! మిమ్మల్ని ఓనాడు క్రీస్తు బోధలతో రక్షణలో బలపర్చిన మీ తొలినాటి సేవకుల్ని గుర్తుచేసుకోండి.. సహకరించండి. లేదా మీ ఊర్లో, వీధిలో ఉండే యథార్థవంతులైన సేవకులకు సహకారులుగా ఉండండి. అని ఈ సంగతులెరిగిన అనేకమంది పెద్దలు, వాక్యాసక్తిపరులు కోరుతున్నారు. ఏమంటారు?

– బ్రదర్ వైకెయార్, హోలి బైబ్లిసిస్ట్.

*Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4*

## NGO CONSULTENCY


Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.

Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com
PRAISE THE LORD
Cell: 9494026841








అది దేవుని ఉచిత కృప మాత్రమే. దాన్ని మనం ఉచితంగానే పొందితిమి.

మానవ చరిత్రను వ్రాయాలంటే ఆయన శకాన్ని బట్టి వ్రాయుట ప్రపంచమంతా తెలుసు. ఆయన కంటే ముందు, ఆయన తరువాత జీవించిన వారిలో లోక ప్రసిద్ధులున్ననూ ఎవరికీరాని ఘనత ఆయనకే కలుగుటకు కారణమేంటి అని ఆలోచిస్తే లోకుల కన్నులకు అది ఆశ్చర్యంగా కన్పడొచ్చు. జవాబు దొరకని ప్రశ్నగానే ఉండొచ్చు. మనకైతే పరిశుద్ధ గ్రంథం నందు వ్రాయించి, ఆయనను అందరికంటే అధికంగా హెచ్చించి, అట్టి అధికారం దేవుడిచ్చినట్లు లేఖనాలు స్పష్టపరుచుట సుళువుగా గ్రహించగలం. యేసుక్రీస్తు అంతగా ఈ ప్రపంచాధిపత్యం సాధించుటకు కారణం – పరలోకపు తండ్రి మరియు సృష్టికారకుడైన దేవుడేనన్నది మనకున్న బలమైన నమ్మకం.

ప్రపంచాధిపత్యానికై యేసుక్రీస్తు యుద్ధాలు చేయలేదు. రక్తపాతాలు సృష్టించలేదు. లోక ప్రసిద్ధిచెందిన వ్యాపార కుటుంబంలోగాని, మహారాజుల కుటుంబంలో గాని జన్మించలేదు. సామాన్యునిగా జన్మించారు. అసామాన్యునిగా జీవించారు. దైవత్వం యెక్క సర్వ పరిపూర్ణతను మానవునిగా తనలో చూపించారు. ఈ లోకాన్ని తన ప్రేమతత్వంతో జయించారు. ఆనాటి నుండి ఈనాటి వరకు, మరెప్పటికైనను అనేకమైన 'మానవ మనస్సు'లను జయిస్తూనే ఉంటారు. అది ఎవరూ అపలేని ప్రభంజనం. ఈ ప్రపంచం అంతమయ్యే వరకూ ఆయన ప్రేమసామ్రాజ్యం విస్తరిస్తూనే ఉంటుంది. ఈ గెలుపు ఆయన లోకంలో జరిగే ఎటువంటి ఎలక్షన్లలో సాధించినది కాదు. అలా ఎలక్షనేగాని 'శకపురుషుడు' బిరుదుకై పెడితే ఈ లోకం మత యుద్ధాలతో ఎప్పుడో అంతమయ్యేదేమో! లోకంలో అనేక మతాలు, ఒకరంటే ఒకరికి పడదు. అలాగే ఏ రెండు దేశాల అభిప్రాయాలు ఏకీభవించవు. ఐక్యరాజ్య సమితి ఉంది, కాని దేశాల మధ్య ఐక్యత కొరవడుతోందన్నది మనకు తెలిసిన నిజం.

ఐక్యత లేని దేశాలు గల ఈ ప్రపంచం యేసు క్రీస్తును గాని, మరెవ్వరినైనా గాని ఎలక్షను ద్వారా శాంతియుతంగా శకపురుషునిగా ఎన్నుకొనుట అసాధ్యమన్నది ఎంతైనా నమ్మదగిందనుటలో ఎటువంటి సందేహ మక్కరలేదు. శకపురుషునిగా కొన్ని దేశాలు ఒకరిని, మరికొన్ని దేశాలు ఇంకొకరిని ఎన్నుకోవాలంటూ కోరుట సహజం. అందుకు అవసరమైతే యుద్ధాలు చేసేందుకైనా వెనుకాడవన్నదీ నమ్మదగిందే! అందు వల్ల ఏ ఒక్కరిని శక పురుషునిగా ప్రపంచమంతా ఒప్పుదన్నది నిజం! కాబట్టి యేసుక్రీస్తు శకపురుషుడుగా గుర్తించబడుటకు కారకుడు సర్వలోకానికి తండ్రియైన పరలోకపు దేవుడని పరిశుద్ధ గ్రంథం చదివి గ్రహించిన వారు ఎరుగగలరు. యేసు గురించి పరిశుద్ధ గ్రంథ సాక్ష్యం...

**క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానంగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొన లేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్య డుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందు నంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందు చేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతీవాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతీవాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతీ నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను.** ★

దేవుడు ఆయనను అంతగా హెచ్చించి అధికారమిచ్చినట్లు నేటికి సుమారు 1900 సంవత్సరాల క్రితం వ్రాయబడిన పరిశుద్ధ గ్రంథ వాక్యం మీరు చదివారు. దాని నెరవేర్పు ఈనాడు స్పష్టంగా లోకానికి కనబడుతుంది. యేసుక్రీస్తు మాటలు జీవం గలవి. వాటికి మరణం లేదు. ఆయన పలికిన మాటలు..

**యేసు వారి యొద్దకు వచ్చి – పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది.** ★

# క్రైస్తవ్యాన్ని భ్రష్టుపట్టిస్తున్న నాయకులు.. సేవకులు?!

**పరిశుద్ధ గ్రంథంలో దేవుని ఆలోచనలు ఒకలా ఉంటే తద్విరుద్ధంగా లోకాలోచనలతో నిండుకొని దేవుని సంకల్పానికి తద్వారా 'క్రైస్తవ్యానికి భ్రష్టుపట్టిస్తున్న నాయకులు.. సేవకులు' తెలుగు రాష్ట్రాల్లో ప్రతి జిల్లాలోను ఉన్నారన్నది విశ్వసనీయ సమాచారం. అందు పాతతరం వారేగాక క్రొత్తతరం వారూ ఉన్నారని తెలుస్తోంది. అలాంటివారు చేస్తున్నవి ఎంతవరకు వాక్యానుసారం? అని ప్రశ్నిస్తున్న వారెందరో! అందుకు జవాబుగా ఆ యా నాయకులు.. సేవకుల పరిచర్యలను వారి ఫొటోలతోబాటు వారి సంస్థల పేర్లను తెలుపుతూ వాక్యానుసారంగా 'క్రైస్తవనాడు' వివరించనుంది. ముందుగా విశాఖపట్నం, హైద్రాబాద్, విజయవాడ ప్రాంతాల వారిని గురించి పాఠకులు అతి త్వరలో చదువగలరు. సేవను గురించి దేవుని ఉద్దేశ్యం అలా ఉంటే వీరు ఇలా చేస్తున్నారా అని ఆ వివరణలు చదివినవారు ఆశ్చర్యపోక తప్పదు. నిజాయితీగా దేవుని కోసం ఆత్మలను సంపాదించే సేవకులెవరో, ఆస్తులు సంపాదించడం కోసం సేవ ముసుగేసుకున్నదెవరో మీకు సుళువుగానే తెలిసిపోతుంది! చదవండి.. సత్యాసత్యాలు ఎరగండి!! మీ స్పందనా తెలపండి!!! - బ్రదర్ వైకెయార్.**

**నీకుమారుడు నిన్ను మహిమ పరచునట్లు నీ కుమారుని మహిమ పరుచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అను గ్రహించునట్లు సర్వ శరీరుల మీదను ఆయనకు అధికారమిచ్చితివి. అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము.** ★

ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకంలో జీవించి, మరణించి, మరణాన్ని జయించిన సజీవుడైన దేవుని కుమారుడని పరిశుద్ధ గ్రంథం చదివిన వారికెవరికైననూ సులువుగా అర్థమవుతుంది. దాన్ని బట్టి మరణాన్ని శాసించినవానిగానూ గ్రహించగలం. కాబట్టి ఆయనను అంగీకరించిన మనం కూడా మరణం నుండి జీవానికి దాటి పోదుమని ఆయన మాటను బట్టి నమ్ముతున్నాం. నిత్యజీవానికి అనగా పరలోకపు దేవుని చెంతకు మనల్ని చేర్చే మార్గదర్శులని కూడా పరిశుద్ధ గ్రంథం ఆయనను గురించి సాక్ష్యమిస్తుంది. అంతేగాని ఆయన మతస్థాపకులు కారని గ్రహించాలి. ఆయన మతాన్ని స్థాపించలేదు. దేవుని చెంతకు చేరే మార్గాన్ని, దేవుని మహిమను లోకానికి తెలియజేశారు. పరిశుద్ధ గ్రంథంలో.. మానవశాస్త్రాలకు ఇప్పటికే అందని ఎన్నో గొప్ప సంగతులు వ్రాయించారు. అవి పరిశోధిస్తున్న ఎందరో ఆయనకు సాక్షులుగా మారి లోకంలో జీవించినపుడు అది దేవుని జ్ఞానమేకాని మానవుని జ్ఞానం కాదని ఒప్పుకొనుట సామాన్యులకు ఆశ్చర్యమే. అట్టి పరిశుద్ధ గ్రంథం కలిగిన వారిలో మనము ఉండుట ఎంతో ఆశీర్వాదం. అది క్రీస్తు నందు మనకు కలిగిన ఉచిత కృప మాత్రమే. అదే మనకు భాగ్యము. ఎందుకంటే....

**మనము క్రీస్తు వారము, క్రీస్తు దేవునివాడు.** ★

పరిశుద్ధుడైన దేవుడు మానవులకు తన పరిశుద్ధ ప్రవక్తల ద్వారా వ్రాయించి ఇచ్చిన గ్రంథమే పరిశుద్ధ గ్రంథమని ఈ లోకము నమ్మునట్లు క్రైస్తవులు ప్రకటించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అది మత గ్రంథం కాదని, దేవుని జ్ఞాన గ్రంథమని ప్రకటిస్తూ ఆధారాలతో సహా నిరూపించుటకు ప్రతీ క్రైస్తవుడు బద్ధుడై ఉండాలి. అలా నిరూపించుటకు చదివే అవకాశమున్న క్రైస్తవులందరూ పరిశుద్ధ గ్రంథాన్ని చదివి, ధ్యానించి, గ్రహించి, అనేకులకు బోధించే వారుగా ఉండాలి. కాలాన్ని బట్టి బోధ మారాలి. బోధ జ్ఞానయుక్తంగా ఉండాలి. అధికారం గల ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన బోధ అధికారం గలదై ఉండాలి. అనేకులకు ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. ఆయన బోధ అధికారము గలదని వ్రాయబడియున్న పరిశుద్ధ గ్రంథ లేఖనం సదా మన హృదయంలో ప్రేరేపిస్తుండాలి.

అనేకుల బోధలు ఇప్పుడెలా ఉంటున్నాయో మనకు తెలిసిందే. అట్టివారు తమ బోధలు ఎంత వేగిరంగా మార్చుకుంటే అంత మంచిదని గ్రహించాలి. మన బోధలు వినేవారికి ఆలోచింపజేసేవిగా ఉండాలి. మన బోధను గూర్చి ఒక్కరు ఆలోచించిననూ మనం క్రీస్తుకు ఒక ఆత్మను సంపాదించిన వారమే అవుతాము. ప్రభువు చిత్తము నెరవేర్చుటలో మన వంతు పని మనం చేసి ముగిద్దాం. పరలోకానందములో పాలు పంచుకుందాం. ఆయన స్థాపించిన పరలోకరాజ్యం శాశ్వతమైనది. ఆ రాజ్య వారసులమై ఈ లోకంలో జీవించుట యేసుక్రీస్తు మనకిచ్చిన గొప్ప భాగ్యం. మన జీవితాంతం ఆ భాగ్యాన్ని కాపాడుకొందాం.

**సకల జనులును రాష్ట్రములును ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వం శాశ్వతమైనది. అది ఎన్నటికిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు.** ★

దేవుడే మానవ రాజ్యాలకు అధికారి. ఆయనే పరిపాలకుడు. అదే మనకు ఆశీర్వాద కారణమని పరిశుద్ధ గ్రంథం బయల్పరుస్తున్న సత్యం మనకెంతో ఆదరణ కల్గిస్తుందనుట నిర్వివాదం.. ఏమంటారు?

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

***పాఠకులకో విన్నపం :*** **'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu
• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513


**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**TELANGANA :** CHRISTAVANAADU C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

***ఎందుకు?! :***

**'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

## సత్యవాక్య పోరాటంలో...
## 13వ సంవత్సరం.

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# దేవుడే తోడు..
## చరస్థిరాస్తులు కారాదు!



'క్రైస్తవనాడు' ప్రారంభించబడినప్పట్నుంచీ ఇటు విశ్వాసుల్లోను, అటు సేవకుల్లోను, తుదకు ఇతరుల్లోను ఎన్నో చర్చలకు తెరతీసింది. అందెన్నో కష్టనష్టాలు చూసింది. వ్యయ ప్రయాసలకోర్చింది. అప్పట్నుంచీ ఇప్పటి వరకూ అదే పంథా! అది వీడనిది. కడవరకూ సాగాల్సినది. అందుక్కారణం – అది ప్రభువు ఏర్పరచి, ఈ లోకాన తనవారికోసం మాదిరిగా ఉంచిపోయినదన్నది వాక్యాసక్తిపరుల వివరణ. అదే పంథాలో సాగాలనే సేవకుల్నీ, విశ్వాసుల్నీ కోరుతుంటాం. అలా సాగేటప్పుడు ఏర్పడే అవరోధాల్ని సునాయాసంగా అధిగమించేట్లు చేయుట దేవునికి తగును. క్రీ.శ.2006లో మొదలైన 'క్రైస్తవనాడు' పయణం పదమూడేండ్లు అప్రతిహతంగా కొనసాగింది.. సాగుతుంది.. సాగుతూనే ఉంటుంది. అందుకు 'దేవుడే తోడు' మాకు. సత్యవాక్య నిరూపణకోసం మేం ఎంతకైనా తెగిస్తాం. ఎవ్వరినైనా విభేదిస్తాం. అందు తనమన తేడాలుండవు. 'పరిచర్య దేవునిది.. ఫలితమూ ఆయనదే' అన్న నినాదాన్ని ఎలుగెత్తి చాటుతుంటాం. దాన్ని తోసిరాజని కొందరు మోసగాళ్లు పరిచర్య దేవునిదంటూ చెబుతున్నారేగాని ఫలితం మాత్రం 'మాది' అంటూ ఎకరాలకు ఎకరాలు స్థలాలు కొంటున్నారు. అవన్నీ ప్రస్తుతానికి నిరుపయోగంగానే కనబడుతుంటాయి. అవన్నీ వారికి ఆస్తులేగాని వాటివల్ల క్రీస్తుకే ఉపయోగం ఉండదు. ఇటువంటి మోసగాళ్ళకుమల్లే ఆనాడున్న యేసు శిష్యులు ఆలోచిస్తే వారికి ఇవ్వబడిన సొమ్ములతో ఇశ్రాయేలు దేశంలో ఎంత భాగాన్ని కొనేసి 'తమ పేర్లతోగాని, కుటుంబీకుల పేర్లతోగాని' రిజిష్టర్ చేసుకొని ఉండేవారో! కాని, వారలా చేయలేదు. అందుక్కారణం – వారు యేసుకి శిష్యులు. 'భూమి యెహోవాది' అన్న వాక్య భావాన్ని తమ నరనరాన జీర్ణించుకొని జీవించినవారు. అందుకే కొనలేదు. సేవ ముసుగులో మరి ఈనాడున్న అనేక సేవకుల పరిస్థితో? మీరూ ఆలోచించాలి! పరిచర్యలో ఎవరికైనా 'దేవుడే తోడు' ఉండాలి, భరోసానివ్వాలేగాని ఆస్తులు, స్థలాలు, పొలాలు కాకూడదు. 'దేవుడు తోడున్న' వారి జీవితాలు ఇహానికి సంబంధించిన వాటిని కూర్చుకొనేందుకు వెంపర్లాడవు. వాటిని కూర్చుకొనేందుకు నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా అందర్నీ అడుక్కోరు దేవుడు తోడున్నవారు. దేవుడు తోడున్నవారికి ఈ లోకాన ఏవి సమకూడినా అవి దేవుని పరిచర్యకు పనికొచ్చేవిగానే ఉంటాయి. అంతేగాని లోకాన వారికి, వారి కుటుంబీకులకు ఆస్తులుగా మాత్రం మారవు అని చెబుతున్న దేవుని వాక్య ప్రేమికుల మాటలు నేడు ప్రవాహంలా క్రైస్తవులకు చేరుతున్నాయి. వాటిలోగల నిజాయితీని ఆలోచించముంటున్నా అంతే!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక**

**అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## అతి విలువైనది!?

**నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించి నీకు సహాయము చేయువాడైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.** ★

చాలా మంది ఈ ప్రశ్నకు తికమకపడకుండా వారి ఆలోచనకు సరిపోయే విధంగా రకరకాల పరికరాల పేర్లను చెప్తుంటారు. అవి లోకంలోనే అతి విలువైనవని చాలా వ్యయాలతో నిర్మించబడినవి చెబుతుంటారు కూడా. వాటి కోసం అనేకులు కష్టించి పనిచేసారని ఉపన్యాసాలు కూడా ఇచ్చేస్తుంటారు. ఆ ఉపన్యాసాలకు అనేకమంది ముగ్ధులైపోతుంటారు. కాని అవి మనుష్యులు చేసినవేనని గ్రహించకపోగా, అవే లోకంలో గొప్పవని భ్రమపడుతుంటారు. ఇది కడుశోచనీయం. ఈ భూమ్మీద అనేక కట్టడాలు ఉన్నాయి. అవి కూడా మనుష్యులు నిర్మించినవే. వాటిని ఆధారంగా చేసుకొని అధికవ్యయాలతో మరనేకమైనవి నిర్మిస్తున్నారుకూడా. ఉదాహరణకు మనం తరచుగా చూస్తున్న టెలివిజన్. ఇది పూర్వం ఎంతో గొప్ప పరికరమే. దాన్ని చూచి ఆశ్చర్యపోయేవారు. దాని ద్వారా ఎల్‌సిడిలు, ప్లాస్మాలు, ఎల్‌ఇడిలు ఇలా రకరకాలు తయారవుతున్నాయి. ఇంకా తయారవుతూనే ఉన్నాయి. వీటికి ఆధారం ఆ పాత టెలివిజనే. మనిషి చేసిన పరికరాలు కాబట్టే వాటిని మరలా వృద్ధిచేస్తూ రకరకాల మోడల్స్‌ను తయారు చేస్తున్నారు. ప్రపంచంలో విలువైన పరికరాలు ఉన్నా, వాటిని తలదన్నే పరికరాలు వస్తూనే ఉన్నాయి.

ఈ వివరణ బట్టి లోకంలో విలువైన పరికరం ఏంటో ఆలోచించి చెప్పండి? ఏంటీ ఇంకా ఆలోచిస్తున్నారా...? మరీ అంత ఆలోచనక్కర్లేదు... మన దేహమేనండి! కాదనగలరా? కాదనలేరు సుమా! ఎందుకంటే మానవ దేహం దేవుడు చేసినది గాబట్టి. మనిషి చేస్తున్న పరికరం మార్పు చెందుతుంది. మరలా దాన్ని అధిగమించే పరికరం కనుగొనబడుతుంది. కాని దేవుడు చేసిన ఈ మానవ దేహం మారనిది.. మార్పు లేనిది. దాన్ని అధిగమించే మరో దేహాన్ని ఎవరైనా నిర్మించగలరా? నిర్మించలేరు! సరిగదా.. వెలకట్టలేరు కూడా. ఎందుకంటే దాని నిర్మాణకుడు దేవుడు కాబట్టి. మన దేహం దేవుని టెక్నాలజీ. దేవుడు చేసినవేవీ మనుష్యులు చేయలేరు. ఇది అక్షరసత్యం. ఈ సృష్టిలో దేవుడు చేసిన వాటిని మనుష్యులు చేయలేరన్నది ఎరగాలి. సృష్టిలో ఉన్న ప్రతి ప్రాణి, సూర్యచంద్రగ్రహనక్షత్రాలు దేవుడే చేసారు. దేవుడు చేసిన ఈ సృష్టిని ఉపయోగించుకుని మనుష్యులు పరికరాలను కనుగొంటున్నారే గాని వారి సొంతంగా ఏదీ తయారుచేయడం లేదు. ఇందునుబట్టి ఉన్నవాటినుండే మనిషి పరికరాలను తయారు చేస్తున్నాడేగాని తన సొంతంగా సృష్టించలేకున్నాడు. ఎందుకంటే మనిషికి ఉన్నవాటిని ఉపయోగించుకొని తయారు చేయడమే తెలుసు. సొంతంగా సృష్టించే శక్తి లేదు. ఇప్పుడు చెప్పండి ఈ లోకంలో ఉన్నవాటిలో విలువైనది మరియు ఎవరూ చేయలేనిది ఏంటో? మానవ దేహమే కదా! సూర్య,చంద్ర,నక్షత్ర,గ్రహ సము దాయాలు, పశుపక్ష్యాదులన్నీ మనకోసం చేయబడినవి.

అర్థమైంది కదా దేవుని సృష్టి ఎంత గొప్పదో. అలాంటి దేవుని ఎలా చూస్తున్నాం. ఆయనకు ఎంత విలువిస్తున్నాం. ఒకసారి ఆలోచించండి. మన మాటల్లోనే గాక ఆలోచనల్లో కూడా దేవునికి ఎంత వరకు అనుకూలంగా ఉంటున్నాయి? సరిచూచుకోవాలి.. లేకుంటే సరిచేసుకోవాలి. భూమ్మీద ఉన్న వారిలో దేవుని నమ్మిన వారే అధికం. అయితే వారు నమ్ముతున్నది నిజ దేవున్నా? లేక ఎవరికి వారే సృష్టించుకున్నవారినా? నిజదేవున్ని తెలియజేసే బాధ్యత క్రైస్తవులమైన మనకు మాత్రమే ఉందన్న పరిశుద్ధ గ్రంథం మాటను గ్రహించాలి. గ్రహించి దాన్ని ఇతరులకు తెలియజేయాలి. అది మర్చిపోయి క్రైస్తవుల్లో ఎందరో జీవిస్తున్నారు. అలా చేయుట దేవునికి అనుకూలం కాదుసుమా! ఆలోచించి గ్రహించండి. ఆచరించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

# పితరులు నేర్పిన పాఠాలు

చరిత్ర పుటలను తిరగవేయగలిగితే ఇశ్రాయేలు ప్రజల మధ్య అద్భుత క్రియలను జరిగించింది దేవుడేనని రుజువు పరచబడినది.

దేవుడు ఎటువంటి కార్యములు చేయగలవాడో ఇశ్రాయేలీయులకు తెలియపరచడంలో గల దేవుని ఉద్ధేశ్యమేదనగా ఈ విషయం తరము నుండి తరతరములకు వారు తెలియజేయాలనునదియే. ఒక తరము వారు దీనిని ఎరిగి లేక కొన్ని తరాలవరకు ఇది తెలుసుకొని తరువాత మరిచిపోవాలని కాదు గాని ప్రతి తరము వారు ఈ విషయమును ఎరిగియుండాలనునది దేవుని యొక్క అబీష్టమని కీర్తనాకారుడైన ఆసాపు కీర్తన 78లో తెలియజేస్తున్నాడు. ఇక్కడ ఒకసారి ఆసాపును గురించి వివరములు తెలుసుకొని ముందుకు వెళదాం. "ఆసాపు" అను మాటకు అర్థం "సేకరించువాడు". ఇతడు ఒక లేవీయుడు. యెహోవా మందిరమందు సంగీత సేవకొరకు దావీదు నియమించిన వారిలో "ఆసాపు" కూడా ఒక వ్యక్తియని 1 దినవృత్తాంతముల గ్రంథం 6వ వచనములో చూడగలం. అలాగే 2వ దిన.వృ. 29వ అధ్యాయం 30వ వచనం చూచినట్లయితే అతడు దీర్ఘదర్శియును, కీర్తనలు రచించువానిగాను ఉండుట గమనించగలము. (హిజ్కియా రాజ్యపాలనా కాలంలో రాజ ఉద్యానవలన సంరక్షకుడుగా ఉండెడివాడు – దాస్తా వేజులు వ్రాయువాడు – 18:18)


బిషప్.ఎం.ఎ.పాల్

77వ కీర్తన 1–3 వచనాలలో "నా ఆపత్కాలమందు నేను ప్రభువును వెదకితిని, రాత్రివేళ నా చెయ్యి వెనుకకు తీయకుండా దాచబడి యున్నది. నా ప్రాణము ఓదార్పు పొందనొల్లక యున్నది. దేవుని జ్ఞాపకము చేసికొనినప్పుడు నేను నిట్టూర్పు విడుచు చున్నాను. నేను ధ్యానించునపుడు నా ఆత్మ కృంగిపోవుచున్నది, నీవు నా కన్నులు మూతపడ నీయవు, నేను కలవరపడుచూ మాటలాడలేకయున్నాను" అన్న వాక్యములో ఇతడెంత మనో వ్యాకులత చెందియున్నాడో గ్రహించగలం.

"తొల్లిటి దినములను, పూర్వకాల సంవత్సరములను నేను మనస్సునకు తెచ్చుకొందును నేను పాడిన పాట రాత్రియందు జ్ఞాపకము చేసుకొందును. హృదయమున ధ్యానించు కొందును. దేవా, నా ఆత్మ నీ తీర్పు మార్గము శ్రద్ధగా వెదికెను" (కీర్తన 77:5,6). భారభరితమైన హృదయం కలిగియున్న కీర్తనా కారుడైన ఆసాపు ఎవరి దగ్గరనుండీ ఆదరణ పొందుటకు ఇష్టపడలేదు గాని, దేవుడు ఆయా సమయాలలో తన పితరుల కొరకు చేసిన అద్భుతకార్యములను తన అంతరంగమందు జ్ఞాపకము చేసుకొని తన గతాను భవములో ఆయా కాలము లయందు, సమయము లందు తన అనుభవ ములను జాగ్రత్తగా నెమరువేసుకొని ఆద రణను పొందుటను గమనించగలము. కీర్తనాకారుడైన ఆసాపు అద్భుతాలను గూర్చి దివారాత్రలు తలంచుకుంటూ రాత్రి సమయములందు కీర్తనలు రచించి పాడేవాడు. దేవుడు చేసిన అద్భుత కార్యములను బట్టి ఆయన ఎంతటి బలవంతుడో తెలుసుకొని వాటిని దాచిపెట్టకుండా తరతర ములకూ తెలియజేయబడు చుండుటకు గాను హృదయంతరం గమందు గొప్ప భారము కలిగి స్తుతిచెల్లించుట యందు నిమగ్నమై యున్నవాడు.

"నా జనులారా! నా బోధకు చెవియొగ్గుడి. నా నోటి మాటకు చెవి యొగ్గుడి. నేను నోరు తెరచి ఉపమానము చెప్పెదను. పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను. మాకు తెలిసిన సంగతులను, మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను. యెహోవా స్తోత్రర్హక్రియలను ఆయన బలమును ఆయన చెసిన ఆశ్చర్యకార్యములను దాచకుండా వాటిని వారి పిల్లలకు మేము చెపెదము. రాబోవు తరములో పుట్టబోవు పిల్లలు దానినెరుగునట్లును వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును, మీరునూ దేవునియందు నిరీక్షణగలవారై దేవుని క్రియలను మరువకయుండి, యదార్థహృదయులు కాక, దేవుని విషయమై స్థిరమైన మనస్సు లేనివారై తమ పితరులవలె తిరుగబడకయు, మూర్ఖతయు, తిరుగుబాటునుగల, ఆ తరమును పోలియుండకయు వారు ఆయన ఆజ్ఞలను గైకొనునట్లును, ఆయన యాకోబు సంతతికి శాశనములను నియమించెను. ఇశ్రాయేలు సంతతికి ధర్మశాస్త్రము అనుగ్రహించెను. మన పితరులు తమ పుత్రులను దానిని తెలుపవలెనని వారికాజ్ఞాపించెను" (కీర్తన 78:1–8)

దేవుని ఇశ్రాయేలు దేశమందు తన పితరులకు ఏమి ఆజ్ఞాపనించాడో, దాని కొరకు సాక్షిగా యుండుటకు యాకోబును స్థిరపరిచాడు. అదేమిటంటే "వారి పిల్లలకు తెలియజేయుట" (నీవు నీ యింట కూర్చుండునపుడు, త్రోవను నడుచునపుడును, పండుకొనునపుడు, లేచునపుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి... ద్వితీ. 11:19). ఈ అరణ్యములో దేవుడు భోజనము సిద్ధపరచగలడాయనుచూ వారు దేవునికి విరోధముగా మాటలాడిరి. ఆయన బండను కొట్టగా నీరు ఉబికెను. నీళ్ళు కాలువలై పారెను. ఆయన ఆహారము ఇయ్యగలడా? ఆయన తన ప్రజలకు మాంసము సిద్ధపరచగలడా? అని వారు చెప్పుకొనిరి. యెహోవా ఈ మాట విని కోపగించెను. యాకోబు సంతతిని హరించివేయుటకు కోపము పుట్టెను (కీర్తన 78:19–21). దీనికి కారణం ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు ఏమి చేశారో మరిచిపోయారు? బండలో నంఉడి ఆయన నీటి కాలువలను రప్పించెను. నదులవలె నీళ్ళు ప్రవహింపజేసెను. అయినను వారు ఆయనకు విరోధముగా ఇంకను పాపము చేయుచునే వచ్చిరి. అడవిలో మహోన్నతుని మీద తిరుగబడిరి. వారు తమ ఆశకొలది ఆహారమునడుగుచూ తమ హృదయములలో దేవుని శోధించిరి" (కీర్తన 78:11–18)

ఇశ్రాయేలు జనాంగమును బానిసత్వపు కోరల నుండి విమోచించుటకు వినియోగించిన దేవుని విధానము అద్భుతమైనది. 400 సంవత్సరముల బానిసత్యము నుండి వారిని విమోచించుటకు దేవుడు ఏయే అద్భుత, ఆశ్చర్యకార్యాలు చేసియున్నాడో అవి తరతరములకూ తెలియజేయబడాలి. వాటియందొక కార్యమేదనగా ఎఱ్ఱసముద్రమును రెండుపాయలుగా చీల్చి, వాటి మధ్య ఆరిన నేలను చేసి, దానిగుండా ఇశ్రాయేలు ప్రజలను శత్రువుల చేతినుండి బయటికి రప్పించి, శతృశేషం లేకుండా ఆ సముద్రంలోనే హతమార్చుట. ఎంత అద్భుతం? ఇది దేవునికే సాధ్యం. 40 సంవత్సరములు అరణ్య ప్రయాణంలో లక్షలాది ప్రజలకు సమృద్ధియైన ఆహారం. జలమును ఇచ్చుచూ ఆయనే స్వయంగా వారి అవసములను తీర్చువానిగా మారిపోవడం. ఎంత ఆశ్చర్యం?

ఇటువంటి అద్భుత, ఆశ్చర్య క్రియలను మరచిపోతే వచ్చే నష్టం. " యెహోవా కార్యములను వారు లక్ష్యపెట్టరు. ఆయన హస్తకృత్యములను వారు లక్ష్యపెట్టరు. కావున ఆయన వారిని వృద్ధిపరచక నిర్మూలనము చెయును" (కీర్తన 28:5)

"మాకు తెలిసిన సంగతులను మా పితరులు మాకు వివరించన సంగతులను చెప్పెదను" (కీర్తన 78:3) అనే ఆసాపు వంటి హృదయం కలిగిన వారు దేవునికి కావాలి. అలాకాకుండా చెడుతనము చేయుచూ, హృదయ కాఠిన్యము కలిగిన వారిగా యుండుట వలన అనేకమంది వారి బిడ్డల యొక్క భవిష్యత్తునకు నాశనకారకులుగా మారుతున్నారు. "బాలుడు నడువవలసిన త్రోవను వారికి నేర్పుము, వాడు పెద్దవాడైనపుడు దానినుండి తొలగిపోడు" (సామెతలు 22:6)

యేసుక్రీస్తు ప్రభువు నీ జీవితంలో చేసిన అద్భుతం నిన్ను రక్షించి రూపాంతరపరచుచుండడం. ఈ అనుభవాలను నీలోనే దాచుకొనకుండా అనేకులతో పంచుకుంటూ ముందుకు సాగాలి. ఆగిపోకూడదు. ఆమేన్!

కనుక రాబోవు తరములవారిని సత్యమునందు స్థిరపచుట యందు శ్రద్ధవహించవలసిన బాధ్యత మనపై ఉన్నది. దీని మూలముగా రానైయున్న తరములు అభివృద్ధి, ఆశీర్వాదము, అభ్యుదయములను వారి స్వంతం చేసుకొని వాటిని అనేక తరాలకు పంచిపెట్టుటలో భాగస్వాములు కాగలరు.




## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- భూకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది టాలమి.
- నెబ్యూలార్ పరికల్పనను ప్రతిపాదించినది లాప్లెస్.
- భూమికి దగ్గరగా ఉన్న నక్షత్రం సూర్యుడు.
- హేలీ తోకచుక్క 2062 సంవత్సరంలో తిరిగి భూ సమీపానికి వస్తుంది.
- ఇటీవల ఉల్కాపాతం (2004) స్విఫ్టటటిల్ అనే తోకచుక్కవల్ల జరిగింది.
- మొదటి అంతరిక్ష యాత్రికుడు డెనిస్‌టిటో.
- అత్యధిక పరిభ్రమణ కాలం కలిగిన గ్రహం ప్లూటో.
- నెప్ట్యూన్ అనేగ్రహం తన కక్ష్యను అతిక్రమించడం జరిగింది.
- భ్రమణ, పరిభ్రమణ కాలాలలో ఒకటిగా ఉన్నది చంద్రుడు.
- భూమి యొక్క ఆకారం ఆరంజ్ పండులాగ కన్పిస్తుంది.
- కేసిని ఉపగ్రహ వాహక నౌక శని గ్రహ పరిశోధనకు ఉద్దేశించినది.
- అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగిన గ్రహం నెప్ట్యూన్.
- ఖగోళాలలో దూరాలను కొలవడానికి ఉపయోగించిన ప్రమాణం ఆంగ్‌స్ట్రామ్ యూనిట్.
- భూమధ్యరేఖ చుట్టుకొలత 24,814 మైళ్ళు.
- భూమి యొక్క వయస్సు 4.6 బిలియన్ సంవత్సరాలు.
- అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన గ్రహం శుక్రుడు.
- సూర్యునికి అతి దగ్గరగా ఉన్న గ్రహం బుధుడు.

### భారతీయం

- డాల్ సరస్సు జమ్ము కాశ్మీరులో ఉంది.
- భారతదేశంలో నీటిపారుదల సౌకర్యాలు అత్యధికంగా బావులు భూగర్భజలాలు ద్వారా లభిస్తాయి.
- సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ నర్మదా నదిపై నిర్మించారు.
- కలకత్తా రేవు పరిరక్షణకు సంబంధించిన బ్యారేజి ఫరక్కా బ్యారేజి.
- కేంద్ర జలసంఘాన్ని 1945లో స్థాపించారు.
- సంకోశ్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ భూటన్ దేశంలో ఉంది.
- ప్రపంచంలో అతి పొడవైన బహుళార్థ సాధక ప్రాజెక్ట్ హీరాకుడ్ ప్రాజెక్ట్.
- దేశంలో కాలువల ద్వారా ఎక్కువగా వ్యవసాయ భూములకు నీటి వసతులున్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్.
- దేశంలో నీటివనరుల సాంద్రత అధికంగా ఉన్న రాష్ట్రం పంజాబ్.
- భారతదేశంలో వరిని అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం పశ్చిమబెంగాల్.
- భారతదేశంలో కేంద్ర వరి పరిశోధనా సంస్థ ప్రధాన కేంద్రం కటక్ లో ఉంది.
- భారతదేశంలో గోధుమను ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువగా ఉత్పత్తి చేస్తారు.
- సుగంధ ద్రవ్యాల ఉద్యానవనం అని కేరళ రాష్ట్రాన్ని పిలుస్తారు.

### జి.కె.

- ప్రపంచంలో ఎత్తయిన కోటోపాక్సి అగ్నిపర్వతం ఈక్వెడార్ (ఆండిస్) దేశంలో ఉంది.
- భూమిపై నివసించే జంతువులలోకెల్లా అతి పెద్ద జంతువు ఆఫ్రికన్ ఏనుగు.
- భూమిపై నివసించే జంతువులలోకెల్లా అతి వేగరంగా పరిగెత్తే జంతువు చిరుతపులి.
- వైశాల్యపరంగా ప్రపంచంలోకెల్లా అతి పెద్ద నగరం లండన్.
- ప్రపంచంలో జనాభాపరంగా అతి పెద్దదేశం చైనా.
- వైశాల్యపరంగా మనదేశంలోకెల్లా పెద్ద జిల్లా లఢక్.
- మనదేశంలో పెద్ద గుమ్మటస్థూపమైన గోల్‌గుంబజ్ బీజాపూర్ (కర్ణాటక) లో కలదు.
- మనదేశంలో వేగంగా నడిచే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీ భోపాల్ నగరాల మధ్య నడుస్తుంది.
- మనదేశంలో ఎత్తైన బాక్రానంగల్ ఆనకట్ట సట్లెజ్ నదిపై నిర్మితమైంది.
- ప్రపంచంలో పెద్ద ద్వీపకల్పం అరేబియా ద్వీపకల్పం.
- ప్రపంచంలో పెద్దదైన బ్రిటిష్ మ్యూజియమ్ లండన్‌లో ఉంది.
- మనదేశంలో పెద్దదైన ఉలార్ సరస్సు కాశ్మీర్ రాష్ట్రంలో ఉంది.
- ప్రపంచంలో ఎత్తయిన టిటికా సరస్సు బొలీవియా దేశంలో ఉంది.

## చాకిరేవు

-ఎడిటర్

# వ్యక్తి ఆరాధన

నేడు అనేక సంఘాల్లోను, విశ్వాసుల్లోను తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తును ఆరాధించువారు తగ్గుతున్నట్లు చూడగలం. అలా అన్నందుకు కోపగించకండి. ఆ మాట సత్యదూరం కాదు. తమను నడిపే కాపర్లు లేక సువార్తికులు పేరేదైతేనేం వారిని ఆరాధించువారే ఎక్కువై పోతున్నారు. దేవునిని, యేసును ఎవరేమని విమర్శించినా వీరు పెద్దగా చలించరు. అదే వారిని నడిపే నాయకున్ని ఏమైనా అన్నారో ఇక అంతే సంగతులు! అన్న వారిపై అంతెత్తున లేస్తారు. అందులో నిజమెంత అన్న ఆలోచన కూడా రాదు వీరికి. వీరి హృదయం నిండా ఆ యా నాయకులు, కాపర్లే నిండి ఉంటారన్నది సత్యదూరం కాదు. అందువల్ల అట్టివారి హృదయాల్లో ఇక యేసుకు చోటెక్కడ? ఆలోచించాలి! పోనీ వీరి నాయకులేమైనా వీరిని బ్రతుకునంత కాలం వీరిని కాపాడగలరా? నడపగలరా? అలా నడపాలంటే వారు, వీరూ బ్రతుకుండాలిగా?! మరణం వరకు అలా వారు కలిసి జీవించుట అసాధ్యం! అదే మన సాంగత్యం జీవం గల దేవునితోనైతే.. ఆలోచించండి! దేవుడు ఎప్పుడూ అందర్నీ కాపాడగలరు కదా. మన జీవితం ముగిసేవరకు ఆయన కాపాడగలరు. మరణాంతరం కూడా ఆయన మన ఆత్మను రక్షించగలరన్న లేఖనాలే మనకెంతో ఆదరణ.. కాదంటారా? ఆలోచించండి. ఎంత గొప్పవారైనా మనల్ని ఈ లోకాన నడిపే వారు ఒకర్ని ఒకరు ఎడబాయక తప్పదు. దేవుడెన్నడు ఎడబాయడు. లోకాన నేడు అనేకులు ఆరాధించే వారి నాయకులు లేక కాపర్ల దగ్గరే కడవరకూ వారు ఉండగలరన్న గ్యారంటీ కూడా లేదు. ఏ మాత్రం తేడా వచ్చినా వారి మధ్యన విభేధాలు వచ్చి వీడుట ఖాయం. నాయకత్వ మార్పు అప్పుడు తప్పదు. ఈ లోకాన ఎలా ఉన్నా, ఎవరి చెంత ఉన్నా పరిశుద్ధ గ్రంథంలో గల లేఖనాలను ఎరుగుతూ అందరూ బలపడాల్సిందే. 'తండ్రియైన దేవుడు, కుమారుడైన యేసుక్రీస్తు వారే మన హృదయంలో నిండాలి. తద్వారా మన బ్రతుకులు పండాలి'. మీలో అనేకులు ఇప్పటికే అటువంటి వ్యక్తి ఆరాధనల్లో కొట్టుమిట్టాడుతుండవచ్చు. మీరట్టివారైతే దయచేసి అట్టి వ్యక్తి ఆరాధనను వీడండి. దేవుని శక్తినే ఆశ్రయించండి. అపుడు చూడండి ఈ లోకంలో మీ బ్రతుకులెంత విస్తరింపబడతాయో. స్వతంత్రులై దేవుని దయతో బహుగా విస్తరింపబడాలంటే.. మీరు సొంతంగా సేవలో ఫలిచాలంటే.. లేక లోకంలో ఫలించాలన్నా తగు సహాయం దేవుడే చేయగలరు. వ్యక్తులపై అభిమానం చూపండి. దురభిమానం కూడదని తెలుసుకోండి. సద్విమర్శలు చేయువారిని బట్టి సరిచేసుకోండి. మరోసారి చెప్తున్నా.. మీ నాయకులపై అభిమానం పెంచుకుంటే పర్వాలేదు. ఆ అభిమానంతో మీ బ్రతుకులను క్రీస్తుకు దూరం చేసుకోకండి సుమా! ఒకవేళ ఆ నాయకులు మిమ్మల్ని దూరం పెడితే లేక ఆ నాయకులు చనిపోతే... మీ పరిస్థితేంటి? ఒకసారి ఆలోచించండి. ఎల్లప్పుడూ జీవించే దేవునినే మీ హృదయంలోనూ, ఆలోచనల్లోనూ, ఆచరణలోనూ ఉంచుకోండి. వ్యక్తుల్ని ఆరాధించువారు దేవునిలో రాను రాను ఎదుగుదలను కోల్పోతారు. తుదకు భ్రష్టులైపోయేందుకూ ఆస్కారముందని గ్రహించండి. మీరలా ఉంటే ఇప్పటి నుండైనా మారండి. మార్పు దేవుని కిష్టం. అట్టి వారిని తదుపరి దినాల్లో బహుగా ఫలించునట్లు దేవుడు చేయ సమర్థుడు. అట్టి దేవున్నే మనం అనుదినం పరిశుద్ధ గ్రంథం ద్వారా ఎరుగుతున్నాం. ఎరిగిన దేవున్ని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు వారిని కలిగుండాలి. ఆ విషయం మన బ్రతుకుల్లో ఇతరులకు స్పష్టంగా కన్పడాలి.

# ఆత్మీయ పరిణతి అవసరం


రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

దేవుడు తన స్వహస్తాలతో ఆశీర్వదించిన జీవితాలు కోట్లాదిమందికి ఆశీర్వాద కారణంగా మారుతాయి. మనం ఆశీర్వదింపబడకుండా ఇతరులకు ఆశీర్వాదంగా మారలేం. విశ్వాసులందరికీ జనకుడుగా పిలువబడే అబ్రాహాముది అలాంటి జీవితమే, నిన్ను ఆశీర్వదిస్తాను, భూమిలోని సమస్త వంశాలు నీలో ఆశీర్వదించబడుతాయి; (ఆది.12:2) అన్నది అబ్రాహాముకు ప్రభువిచ్చిన వాగ్దానం. అయితే అందుకు ఒక షరతు ఉంది, నీ దేశాన్ని, బంధువులను, పూర్వ స్వభావాన్ని వదిలి నేను చూపించే దేశానికి వెళ్ళు, అన్నది ప్రభువు ఆజ్ఞ. అప్పటిదాకా వడ్డించిన విస్తరిలా ఉన్న ఆయన జీవితంలో దేవుని ఈ ఆజ్ఞ కల్లోలాన్ని రేపి ఆయన్ను ముక్కు మొహం తెలియని పరాయి దేశంలో ఒక పరదేశిగా మార్చేసింది. విశ్వాసి జీవితంలో కల్లోలాలు చెలరేగితే తప్ప అతని జీవితం ఇతరులకు ఆశీర్వాదంగా మారదు. కడలి గర్భాన్ని కల్లోలిత పరిచే పెనుతుఫానే మేఘాలుగామారి పుడమికి నీటిని దానంగా ధారపోస్తుంది. మజ్జిగను కవ్వం ఎంతగా కల్లోలితం చేస్తే, అంతటి మృదువైన వెన్న బహుమానంగా బయటికి వస్తుంది. భూలోకంలోని సమస్త వంశావళికి తనను ఆశీర్వాదంగా మార్చే దైవికప్రక్రియ 'అన్నింటినీ పోగొట్టుకోవడం' ద్వారా ప్రారంభమవుతుందన్న ఆత్మీయ సత్యాన్ని అబ్రాహాము ఆరంభంలోనే నేర్చుకున్నాడు. తాను ఎదుర్కొనబోయే ప్రతి పోరాటం, నష్టం, చేదు అనుభవం ఆ దైవ కార్యంలో అంతర్భాగమేనని ఆయన గ్రహించాడు. అందుకే ఆయన గుడారాల్లో నివసిస్తూ కూడా పునాదులు కలిగిన పట్టణం కోసం ఎదురుచూసిన విశ్వాసి (హెబ్రీ 11:10) అయ్యాడు. 'కొన్ని పోగొట్టుకోవడం' అనేది అనేకులకు ఆశీర్వాదంగా మారడానికిగాను తాను చెల్లించే అతి చిన్న మూల్యం అని విశ్వాసి గ్రహించాలి. ఆశీర్వాదం అనే గమ్యానికి వెళ్లే మార్గంలో 'పోగొట్టుకోవడం' అనేది ఒక ప్రధానమైన మజిలీ! ఒక చిన్న విత్తనాన్ని పోగొట్టుకోవడానికి సిద్ధపడినవాడే ఆ తరువాత దాంట్లోంచి మొలకెత్తే ఒక మహావృక్షానికి, దాని వేలాది ఫలాలకూ యజమాని అవుతాడు. దేవుని కోసం మనం వెచ్చించేది, పోగొట్టుకునేది మన భావి జీవితం కోసం, చుట్టూ ఉన్న అనేక వేలమంది ఆశీర్వాదాల కోసం మనం చెల్లించే అతి చిన్న మూల్యం, వెచ్చించే మూలధనం అన్న ఆత్మీయ సూత్రాన్ని విశ్వాసులు అర్థం చేసుకోవాలి.

కాకపోతే ఇది లోకం నేర్పించే ఆర్థిక సూత్రాలకు పూర్తిగా భిన్నమైనది. దేవునికోసం మనం ధనం, ఆస్తులు, ఆరోగ్యం, సమయం ఇలా చివరికి మన పరువు కూడా పోగొట్టుకోవలసి వచ్చినా అది తాత్కాలికమేనని, అదే మహదానందమని భావించే ఆత్మీయ పరిణతి మనలో ఏర్పడాలి. వేలాదిమందికి ఆశీర్వాదకరంగా మారనున్న జీవితాలకు అది దేవుడు నిర్దేశించిన సూత్రమని గ్రహించాలి. బైబిలులో, చరిత్రలోని విశ్వాసులంతా, చివరికి దైవ కుమారుడైన యేసుక్రీస్తు కూడా ఇదే బాటలో నడిచారు. సాతాను మనమీద చేసే ప్రతి కుట్రనూ, పంపించే ప్రతి అవమానాన్ని దేవుడు మనకూ సంఘమంతటికీ కూడా ఆశీర్వాదంగా మార్చుతాడు. అది ముమ్మాటికీ నిజం.

## పాఠకులకో మనవి!

'క్రైస్తవనాడు' పేపరు మరియు "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" ద్వారా జరిగే సేవలు మరింత విస్తరించి అనేకుల అక్కరలు తీర్చేందుకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం- 'క్రైస్తవనాడు' కుటుంబాలు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.

Raj 'n' Raj's Charitable Trust
Regd. No. : 297/2016

రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభ మైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకార మందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకొల్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com

# పాఠకులకో సదవకాశం..
# మీరే రచయితలు!

దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే హోలీ బైబిలుపై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి. వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం. పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.

# ప్రకటన గ్రంథము 20



'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

## 11వ అధ్యాయము

11:1-2 వచనములలో క్రీస్తు విరోధి యెరూషలేము పట్టణమును మరియు అందు దేవుని మందిరును తాను స్వాదీనము చేసుకొనునని మనము గ్రహించాలి (దానియేలు 8:9-14, 8:23-26, 11:40-45, 12:7, 12:11 మత్తయి 24:15, 2థెస్స 2:1-12, ప్రకటన 13:1-18). 11:1 లో చేతికఱ్ఱ వంటి కొలకఱ్ఱ ఒకడు యోహానునకు ఇచ్చెను. అనగా ఇది కొలుచుట కొరకున్న కఱ్ఱ (21:15-16) ఇది ప్రజలను ఏలుటను సూచించు ఇనుప దండమును పోలినది (2:27, 12:5, 19:13) 11:1లో దేవుని ఆలయమును బలిపీఠమును కొలత వేసి, ఆలయములో పూజించువారిని లెక్కపెట్టుము అని వ్రాయబడినది. దేవుడు ఆలయము, బలిపీఠము మరియు ఆలయములో పూజించు వారిపై తీర్పు తీర్చనైయున్నాడు. అనగా ఇచ్చట వ్రాయబడిన కొలకఱ్ఱ ఆలయము కట్టుటకు ఉపయోగించునది కాదు తీర్పు విధించుట కొరకై యున్నది (2సమూయేలు 7:14, కీర్తన 2:9, 89:32, యెషయా 11:4, విలాప 2:8, యెహెజ్కేలు 20:37, 1కొరింథీ 4:27) 11:1 నందు దేవుని ఆలయము గురించి చదువుచున్నాము. ఇందుకు బైబిలు చరిత్ర మరియు ప్రవచనములలో అయిదు దేవునిమందిరములు ఉన్నవని తెలిసి యుండుట అవసరము.

1. రాజైన సొలొమోను కట్టిన మందిరము (1రాజులు 5:8)
2. జెరుబ్బాబెలు కట్టించిన మందిరము (హగ్గయి 1:2, ఎజ్రా 3:4-3, 6:22)
3. హేరోదు కట్టించిన మందిరము (యోహాను 2:19-20, మత్తయి 24)
4. భవిష్యత్తులో అనగా క్రీస్తు విరోధి కాలములలో ఉండునట్టి మందిరము (దానియేలు 9:27, 11:45, 12:7, మత్తయి 24:15, 2థెస్స 2:3-4, ప్రకటన 11:1-2)
5. క్రీస్తు 1000 సంవత్సరముల కాలములో ఉండునట్టి మందిరము (యెహెజ్కేలు 40:48, జెకర్యా 6:12-13)

11:2 నందు "ఆలయమునకు వెలుపటి ఆవరణమునకు కొలత వేయక విడిచిపెట్టుము అది అన్యులకియ్యబడెను" అని చదువుచున్నాము. అనగా ఆలయము వెలుపటి ఆవరణము అన్యజనులు స్వాదీనము చేసే అవసరము లేదు ఎందుచేతననగా బైబిలులో దేవుని ఆలయము యొక్క వెలిపటి ఆవరణము అది మొదటి నుండియే అది అన్య జనుల ఆవరణము అయియున్నది. కనుక క్రీస్తు విరోధి కాలములో దేవుని ఆలయమునందలి మిగతా వాటిని అనగా పరిశుద్దస్థలము, అతి పరిశుద్ధ స్థలము, బలిపీఠము మొదలగునవి మరియు అందులో పూజించువారు కూడ అన్య జనుల స్వాదీనములో 42 నెలలు ఉందురు అని 11:1-2 వచనముల భావము (13:1-18, 2థెస్స 2:2-4, దానియేలు 11:40-45, 12:7 మత్తయి 24:15).

11:1-2 నందువ్రాయబడిన ప్రవచనముల ఆధారముగా ఈ క్రింది సత్యములను మనము గ్రహించగలము.

1. కొందరు భావించునట్లుగా అన్య జనుల కాలము ఇంక సంపూర్తి కాలేదు 11:1-2 నందు చెప్పబడినట్లు 7 సంవత్సరముల యొక్క చివరి 42 నెలలు కూడ గతించిన తరువాత అన్యజనుల కాలములు సంపూర్ణమగును (1:2-3, 12:6, 12:14, 13:5, 19:11-21, లూకా 21:24, జెకర్యా 14, రోమా 11:25-29).
2. ప్రస్తుతము యెరూషలేము అరేబీయుల స్వాదీనములో ఉన్నవి కనుక యూదులు అరబీయుల నుండి యెరూషలేమును స్వాదీనము చేసుకుంటారు. తరువత అన్య జనులు క్రీస్తు విరోధి కాలములో పరిశుద్ధ పట్టణమును యూదుల నుండి 42 నెలలు స్వాదీనము చేసుకుంటారు (11:2)
3. ఇందుకు క్రీస్తు విరోధి యూదులను ఓడించును తరువాత 42 నెలలు తన స్వాదీనములో ఉంచుకుంటాడు (11:1-2, దానియేలు 11:40-45, 2థెస్స 2:2-4)
4. ఈ 42 నెలలు గతించిన తరువాత యూదులు క్రీస్తు విరోధిపైనను అన్యజనులపైనను జయము పొందుకుంటారు. (11:1-2, జెకర్యా 14, ప్రకటన 19:11-21)

11:3-12 వచనములలో ఇద్దరు సాక్షులు గురించి చదువుచున్నాము 11:3 ప్రకారము ఈ ఇద్దరు సాక్షులు 1260 దినములు ప్రవచించుదురు. ఒక నెల అనగా 30 దినములు ఇట్లు 1260 దినములు అనగా 42 నెలలు అని అర్థము. 11:1-2 ప్రకారము పరిశుద్ధ పట్టణము మరియు దేవుని మందిరము అన్యజనులు చివరి 42 నెలలు తమ స్వీదీనము చేసుకుంటారు. ఈ చివరి 42 నెలలు లేక చివరి 3 1/2 సంవత్సరములు దేవుడు తాను పంపిన ఇద్దరు సాక్షులు ప్రవచించుదురు. అనగా ఈ ఇద్దరు సాక్షులు ప్రవచించే కాలము చివరి 3 1/2 సంవత్సరములు అని మనము గ్రహించాలి. ఈ కాలమును దానియేలు ప్రవచించిన 70వ వారము యొక్క చివరి 3 1/2 సంవత్సరములు అని కూడ చెప్పవచ్చును (11:2, 12:6, 12:14, 13:5 దానియేలు 7:25, 9:27, 12:7, 12:11-12).

11:3 ప్రకారము దేవుడు తాను పంపిన ఇద్దరు సాక్షులు 1260 దినములు ప్రవచించుదురు అయితే ఇద్దరు సాక్షులు హనోకు మరియు ఏలియాలు అని క్రింది విధముగా ఋజువుపరచగలము.

### ఇద్దరు సాక్షులు అనగా ఏలియా మరియు హనోకు ప్రవక్తలు చివరి 3 1/2 సంవత్సరములు ప్రవచిస్తారు

1. చివరి 3 1/2 సంవత్సరములలో (దానియేలు 70వ వారము) వీరి ప్రవచనములు (ప్రకటన 11:2, 12:6, 12:14, 13:5, దానియేలు 7:25, 9:27, 12:7, 12:11-12)
2. ఇద్దరు సాక్షుల గుర్తింపు (జెకర్యా 4:11-14, మలాకి 4:5-6, ఆది 5:24, హెబ్రీ 1:5)
3. వారి మరణము (హెబ్రీ 9:27, 1కొరింథీ 15:20-23, ప్రకటన 11:9)
4. మరణముపై వారి జయము (ప్రకటన 11:11-12).

11:4 నందు ఈ ఇద్దరు సాక్షులు దేవుని యెదుట నిలుచుచున్న రెండు ఓలీవ చెట్లను, దీప స్థంబములునై యున్నట్లు చదువుచున్నాము. ఇచ్చట వ్రాయబడిన రెండు ఓలీవ చెట్లను గురించి జెకర్యా భక్తుడు క్రీస్తుకు పూర్వము సుమారు 500 సంవత్సరముల క్రితమే ప్రవచించాడు (జెకర్యా 4:11-14). అనగా జెకర్యా ప్రవచించు కాలమును ఈ ఇద్దరు సాక్షులు పరలోకములో ఉన్నారు. అనగా ప్రకటన గ్రంథము యోహాను ద్వార వ్రాయబడిన దినములలో అనగా సుమారు క్రీ.పూ 96 యందు ఈ ఇద్దరు సాక్షులు పరలోకములో యుండుట యోహాను చూచాడు. జెకర్యా ప్రవచించిన దినములలో అనగా సుమారు క్రీ.పూ. 500 సంవత్సర కాలములలో ఆ పాటికే ఈ ఇద్దరు సాక్షులు పరలోకములో ఉన్నారు. కనుక ఈ ఇద్దరు సాక్షులు జెకర్యా కాలమునకు ముందున్న వారని దీని ద్వార గ్రహించగలము. కనుక ఈ ఇద్దరు సాక్షులు బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యుడైన యోహాను లేక ఇతర అపోస్తలులు కారు ఎందుచేతననగా వీరంతా 500బిసి తరువాత జన్మించారు. యేసు ప్రభువు రాకడకు ముందు ప్రవక్తయైన ఏలియాను దేవుడు ఈ లోకమునకు పంపునని మలాకీ 4:5-6లో చదువుచున్నాము కనుక ఈ ఇద్దరు సాక్షులలో ఒకరు ఏలియా అని గ్రహించుచున్నాము.

11:7 ప్రకారము ఈ ఇద్దరు సాక్షులు తాము ప్రవచించు 1260 దినముల తరువాత అగాధములో నుండి వచ్చిన కౄరామృగము వారితో యుద్ధము చేసిజయించి వారిని చంపును అని చదువుచున్నాము. ప్రస్తుతము హానోకు ఏలియాలు పరలోకమందు ఉన్నారు. వీరిద్దరు కూడ ఈ భూమి యందు మరణము రుచి చూడకుండ కొనిపోబడియున్నారు. కాని హెబ్రీ 9:27 ప్రకారము మనుష్యులు ఒక్కసారి మృతినొందుట అవసరము కాని హనోకు, ఏలియాలు హెబ్రీ 9:27లో వ్రాయబడినట్లు వారు మృతినొందకయే పరలోకములో ఉంటున్నారు.

11:7 ప్రకారము ఈ ఇద్దరు సాక్షులు కౄరమృగము ద్వార చంపబడుచున్నారు.కనుక దేవుడు పంపు ఇద్దరు సాక్షులు ఇది వరకు మరణము పొందని వారైయుండాలి. బైబిలు పఠించునపుడు శరీర మరణము పొందని ప్రవక్తలు హనోకు, ఏలియాలు మాత్రమే కనుక ఈ ఇద్దరు ప్రవక్తలు ప్రస్తుతము పరలోకములో ఉండువారై యుండాలి. (11:4) ఇట్లు మరణము పొందక పరలోకములో ఉన్న హనోకు, ఏలియాలు ఈ ఇద్దరు సాక్షులు అయియుంటారు. ఈ ఇద్దరు సాక్షులలో ఒకరు మోషే అయి యుండవచ్చునని కొందరి అభిప్రాయము కాని ప్రభువు మధ్యాకాశములో వచ్చునపుడు మోషే పునరుత్థానము పొందుకుంటాడు. ఒకవేళ ఇద్దరు సాక్షులలో ఒకరు మోషే అయినట్లయితే మోషే రెండవ సారి మరణించి పునరుత్థానము పొందుకొనవలసివచ్చును. ఇట్లు ఏ మానవుడు కూడ శరీర మరణము నుండి మహిమ పునరుత్థానము రెండు పర్యాయములు బైబిలు ప్రకారము పొందుకోడు. ఇట్లు మోషే రెండు పునరుత్థానములు పొందుకొజాలనందున ఈ ఇద్దరు సాక్షులలో ఒకరు మోషే కాడు అని చెప్పగలము. కొందరు మలాకీ 4:5-6 ప్రవచన ప్రకారము ఏలియా ఇది వరకే వచ్చాడి అతడే బాప్తీస్మమిచ్చు యోహా ను అని అభిప్రాయపడతారు కాని బాప్తీస్మమిచ్చు యోహాను తాను ఏలియా కానని తానే చెప్పుట యోహాను 1:21లో గమనించగలము. యోహాను లూకా 1:17 ప్రకారము ఆయన ఏలియా యొక్క ఆత్మయు శక్తియు కలవాడై యుండెను. కాని యేసుక్రీస్తు రెండవ రాకడకు ముందు ప్రవక్తయగు ఏలియా తానే వచ్చునని మలకీ 4:5-6లో చదువుచున్నాము. కనుక చివరి 3 1/2 సంవత్సరములో హనోకుతో పాటు ఏలియాను దేవుడు ఈ లోకమునకు పంపును. ఇక హనోకు గురించి అతడు మరణము చూడకుండ పరమునకు చేర్చబడెను (ఆదికా 5:21-24, హెబ్రీ 11:5). హనోకు కూడ ఒక ప్రవక్తయైయుండెను (యూదా 14-15). కనుక ఇతడు లోకును తిరిగివచ్చి మరణించుట అవశ్యము (హెబ్రీ 9:27) కొందరు హనోకు ఏలియాలు వారు తమ జీవితములో రూపాంతరము పొందుకొని మహిమ శరీరము పొందియుండవచ్చును కనుక వారు ఈ భూలోకమునకు తిరిగి రారు అని అభిప్రాయపడగలరు. కాని దేవుని వాక్యము పఠించునపుడు యేసుక్రీస్తునకు ముందు ఎవరు కూడ మహిమ శరీరముతో పరలోకమునకు ప్రవేశించలేదు. మహిమ శరీరము పొందిన వారిలో ప్రథముడు యేసుక్రీస్తు అయియున్నాడు. కనుక అతడు ప్రథముముగా నిత్య మహిమ శరీరము పొందినందున యేసు క్రీస్తు ప్రథమఫలము అని 1కొరింథీ 15:20-23 లో వ్రాయబడినది. కనుక హనోకు మరియు ఏలియాలు వారు తమ స్వాభావిక శరీరముతోనే పరలోక ప్రవేశము చేసియున్నారని గ్రహించగలము. ప్రకటన 11:3, 11:5-6, 11:10 వచనములలో ఈ ఇద్దరు సాక్షులు ఎట్టి శక్తి కలిగి యుంటారో చదువగలము.

11:7 నందు ఈ ఇద్దరు సాక్షులు తమ సాక్షము చెప్పుట ముగింపగానే అగాథములో నుండి వచ్చు కౄరామృగము వారితో యుద్ధము చేసి జయించి వారిని చంపును అని చదువుచున్నాము. అయితే ఈ అగాథమునుండి వచ్చు క్రూరమృగము క్రింది విధముగా మూడు దుష్టశక్తులను సూచించుచున్నది. ఈ క్రూరమృగము ఒక సాతాను దూతలా సూచించబడియున్నాడు.

(21వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)

# అపవిత్రత

నీవు నీ హృదయములో నుండి తొలగించు కొనవలసిన మరియొక పాపము **'అపవిత్రత'**. మనము ఆరాధించే దేవుడు పవిత్రుడు, నిర్దోషి, నిష్కల్మషుడు, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నావాడు కాబట్టి ఆయన పిల్లలమైన మనము ఆయనను పోలి పవిత్రముగా జీవించాలి. అపవిత్రుడు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేడని అపొ.పౌలు తన పత్రికలలో వ్రాస్తున్నాడు.

**'వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధి కుడైయున్న లోభియైనను క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును.'**

– (ఎఫెసీ 5:5)

కాబట్టి మన హృదయములో నుండి సమస్తమైన అపవిత్రతను తొలగించుకొని ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకోవాలి. యేసు రక్తము సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేస్తుంది.

**'మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.'**

(1యోహాను 1:9)

మన గృహములోనైనా, మనము వేసికొనే బట్టలమీదైనా మురికి పడితే అది తొలగించుకొనే వరకు మనకు నెమ్మది ఉండదు. దానిని పోగొట్టుకోవడానికి ఎన్నో ప్రయత్నములు చేస్తాము. ఆలాగుననే నీ హృదయము ఎప్పుడూ పవిత్రముగా ఉండాలనే తపన నీకుండాలి. దేవుడు విశ్వాసిని గొఱ్ఱెలతో పోల్చాడు. ఎందుకంటే గొఱ్ఱెకు ఏదైనా మురికి అంటితే ఎన్ని ప్రయత్నములు చేసైనా దానిని వదిలించుకుంటుంది. కొందరు కడిగిందే కడుగుతు శుభ్రపరిచిందే శుభ్రపరుస్తు బాహ్యమైన పవిత్రత కొరకు ప్రయాసపడుతుంటారు. పరిశుద్ధాత్మకు ఆలయమైన నీ హృదయమును పవిత్రముగా కాపాడుకోవడానికి ఇంకెంత ప్రయాసపడాలి. ప్రతి ఉదయముననే యేసురక్త ప్రోక్షణ క్రిందకు రావాలి. ఈ పాప ప్రపంచములో ఇహలోక మాలిన్యము నిన్నంటకుండ పవిత్రునిగా కాపాడుమని ప్రార్థించాలి.

**'అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీరసంబంధమైనవారి అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి.'**

– (యూదా 1:23)

మానవుని శరీరమునకు ఆత్మకు మధ్య ఎప్పుడూ పోరాటమే ఉంటుంది. పరిశుద్ధాత్మచేత నింపబడినప్పుడు శరీరేచ్ఛలను జయించి ఆత్మానుసారముగా నడుచు కుంటారు. దైవకార్యములకు ప్రాముఖ్యత ఇస్తారు.

**'ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుం దురు.'**

– (గలతీ 5:16,17)

ఉదయమే లేచి ప్రార్థించాలి, వాక్య ము చదవాలి, దైవ కార్యములు ఆసక్తితో చేయాలనే ఆశ నీకుంటుంది గాని శరీరము దానికి ఒప్పుకోదు. శరీరమును జయిం చాలంటే ఉపవాస ప్రార్థన చేయాలి. కొందరు క్రొత్త నిబంధనలో ఉపవాసముండే అవసరము లేదని అంటారు గాని యేసు ప్రభువే ఉపవాసముండి ప్రార్థిచాడు. నీ శరీరము పాపపు ఇచ్ఛలకు ప్రేరేపిస్తుంది గాని ఆత్మనియమము ద్వారా పాపపు ఇచ్ఛలను అణచివేస్తు ముందుకు సాగాలి. శరీర కార్యములు నీలో ఉంటే దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేవు. అందుకే ప్రార్థన చేస్తే – **'సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును.'** (రోమా 16:20)



**డా.జాయ్ చెరియన్**
**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**
రాం నగర్, (హైద్రాబాద్)

అపవిత్రమైన తలంపులు పాపపు ఇచ్ఛలు నీలో ప్రవే శించినప్పుడే వాటిని అణచివేయాలి. మీ ఇంటికి దొంగ వస్తున్నాడంటే అతనిని ఆహ్వానించి టీ ఇచ్చి సోఫాలో కూర్చోబెడతావా? రాకుండ ఉండటానికి ఎంతో భద్రముగా తలుపుకు తాళము వేసి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాము. వానిని తరిమి వేస్తాము. దొంగ దొంగతనము నాశ నము కీడు చేయ డానికే వస్తాడు. ఆలాగుననే సాతా నుడు నీ హృదయ ములో ప్రవేశిస్తే దేవుడు నీకనుగ్రహించిన ప్రతి ఆశీర్వా దమును ఎత్తికొని పోతాడు. నిన్ను నష్టములోకి కీడులోకి నెట్టివేస్తాడు. కావున అపవిత్రమైన ఆలోచనలు చెరపెట్టి బంధించాలి. నీ తలంపులే క్రియారూపము దాల్చి నీ స్వభావము మారిపోతుంది. కాబట్టి ఎల్లప్పుడు పవిత్రమైన తలంపులతో నీ హృదయమును నింపుకోవాలి. అపవిత్రమైన మాటలు, అపవిత్రమైన క్రియలు, అపవిత్రమైన చూపులు మానుకోవాలి. నీ ఆత్మను దేహమును నశింపజేసి కీడు కలుగచేసే ప్రతి అపవిత్రమైన దానిని నీలో నుండి తొలగించుకోవాలి. నీ హృదయము నిండా దేవుని వాక్యము నింపుకుంటే పాపము జోలికి వెళ్లవు. ఆయన వాక్యము నిన్ను నిత్యము పరిశుద్ధమైన పవిత్రమైన మార్గములో నడిపిస్తుంది.

కొందరు యౌవనస్థులు అశ్లీల చిత్రములకు, అశ్లీల సాహిత్యమునకు బానిసలవుతారు. అది నీ కన్నుల గుండా ప్రవేశించి నీ హృదయమును అపవిత్రపరుస్తుంది. దాని ద్వారా నీ భవిష్యత్తు పాడవుతుంది. అందుకే అపొ.పౌలు భక్తుడు జారత్వమునకు దూరముగా పారిపోవుడని హెచ్చరిస్తున్నాడు.

**'జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేసియున్నాడు. మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి.'** (1 కొరింథీ 6:18-20)

మనము యేసు రక్తముతో కొనబడినవారము. మన విలువ ఎరిగి పాపము చేయడానికి భయపడాలి. క్షయమైన వెండి బంగారముల చేత మనము విమోచింపబడలేదు గాని పవిత్రుడైన యేసు రక్తము చేత విమోచింపబడ్డాము. అందుకే ఎల్లప్పుడు పవిత్రముగా జీవించాలి.

**'పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచి పెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్త ముచేత అనగా నిర్దోషమును నిష్కలంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తముచేత, విమోచింప బడితిరని మీరెరుగుదురు గదా.'** (1 పేతురు 1:18,19)

**'నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధే యులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశు ద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులైయుండుడి.'**

– (1 పేతురు 1:14-16)

మన దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధుడు, పరిశు ద్ధుడు అని నిత్యము కోటానుకోట్ల దూతలు ఆయనను స్తుతిస్తున్నారు. కావున ఆయన పవిత్రమైన రక్తము చేత విమోచింపబడిన మనము పరిశుద్ధముగా జీవించాలి. అపవిత్రమైన కార్యములు చేయకుండా దేహముతో దేవుని మహిమపరచాలి.

**'మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు.'** (1 కొరింథీ 3:16,17)

నీవు దేహమనే దేవుని ఆలయమును ఎప్పుడూ పవిత్రముగా కాపాడుకోవాలి. ఎవరైనా దేహమనే ఆలయమును పాడుచేస్తే అట్టివారిని దేవుడు పాడుచేస్తాడు. అంటువ్యాధులు సోకితే అట్టివారిని, ఇతరులకు ఆ వ్యాధులు అంటుకోకుండా క్వారంటైన్ హాస్పిటల్‌లో వేస్తారు. అలాగే పాపమనే అంటువ్యాధి నీకు సోకకుండ, నీలో ప్రవేశించకుండ అట్టివాటికి దూరముగా పారిపోవాలి.

**'మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వ మునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభి లాషయందు కాక, పరిశుద్ధతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగి యుండుటయే దేవుని చిత్తము.'** (1థెస్సలో. 4:3-5)

నీవు జారత్వమునకు దూరముగా ఉండటమే దేవుని చిత్తము. మంటి ఘటములైన మనలో దేవుడు తన మహిమైశ్వర్యమును నింపాలంటే ఏ విధమైన అపవిత్రత నీకు సోకకుండ నీ ప్రవర్తనను జాగ్రత్తగా కాపాడుకోవాలి. పరిశుద్ధమైన హృదయములోనే పరిశుద్ధాత్ముడు నివాసము చేస్తాడు.

కొందరు స్త్రీలు భర్తలను పాపము చేయడానికి ప్రేరేపిస్తారు. లంచము తీసుకురమ్మని అంటారు. లంచగొండితనము కూడ అపవిత్రతే. లంచగొండితనము నిన్ను అభివృద్ధిలోకి తీసుకురాదు.

**'మోసము చేసి తెచ్చుకున్న ఆహారము మనుష్యులకు బహు ఇంపుగా ఉండును. పిమ్మట వాని నోరు మంటితో నింపబడును.'** (సామెతలు 20:17)

ఇతరులను మోసగించి సంపాదించిన డబ్బు నీ ఇంట్లో ప్రవేశిస్తే అది నీకు శాపగ్రస్తమయిపోతుంది జాగ్రత్త! అపవిత్రత అంటే కేవలము జారత్వమనే కాదు. త్రాగడము, మితిమీరి తినడము, తిరుగుబోతుతనము, సోమరితనము, వదరుబోతుతనము, అతి నిద్ర ఇవన్ని కూడ నీ దేహమును చెరిపే అపవిత్రమైన కార్యములే. నీ దేహమును చెరిపేది ఏదైనా నీలో నుండి తొలగించుకోవాలి. ఈ రోజుల్లో యౌవనబిడ్డలు వైన్ షాపుల ముందు బారులు తీరి నిలబడుతున్నారు. త్రాగుడుకు మత్తుపదార్థములకు బానిసలైపోతున్నారు. అట్టి కుటుంబములలో ఏమి నెమ్మది ఉంటుంది? కొందరు మితిమీరి తిని వ్యాధిగ్రస్తులవుతున్నారు. తిండిమీద నియంత్రణ ఉండాలి. అనేకమంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యులేమంటు న్నారంటే ఆహారపు అలవాట్లు మార్చుకొని చాలా మితముగా తినమంటున్నారు.

**'త్రాగుబోతులును తిండిపోతులును దరిద్రులగుదురు. నిద్రమత్తు చింపిగుడ్డలు ధరించుటకు కారణమగును.'**

(సామెతలు 23:21)

ఇన్ని రోజులు తిని త్రాగి నీ యిష్టానుసారముగా జీవించావేమో గాని ఇప్పుడు నిన్ను నీవు సరిచేసుకోవాలి. ప్రొద్దుతిరుగుడు పువ్వు సూర్యుని తట్టు తిరిగినట్లు నీవు నీతి సూర్యుడైన యేసుక్రీస్తు తట్టు తిరగాలి.

**'క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీర విషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలము ఇకమీదట మనుజాశలను అనుసరించు కొనక, దేవుని ఇష్టానుసారముగానే నడుచు కొనునట్లు పాపముతో జోలి యిక నేమియులేక యుండును. మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుం డుటకు గతించినకాలమే చాలును.'** (1 పేతురు 4:1-3)

ఇంత వరకు నీవు చేసిన అపవిత్రమైన హేయకార్య ములను విడిచిపెట్టాలి. యేసురక్తము ద్వారా కడుగబడి క్రొత్త జీవితము జీవించు. నీవు పశ్చాత్తాప హృదయ ముతో ప్రార్థిస్తే పరిశుద్ధాత్మ దేవుడు నీవు పరిశుద్ధముగా జీవించడానికి సహాయం చేస్తాడు.

**'మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ మీద శుద్ధజలము చల్లుదును, మీ విగ్రహముల వలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయం దుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను.'**

– (యెహెజ్కేలు 36:25-27)

**ప్రార్థన :** ప్రభువా, అపవిత్రులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరని, దేహమును పాడుచేసేవారిని నీవు పాడుచేస్తావని నీ వాక్యము నుండి నేర్చుకున్నాము. కాబట్టి సమస్తమైన దుర్నీతి నుండి అపవిత్రమైన కార్యముల నుండి మాకు విడుదల దయచేయి. పవిత్రముగా పరిశుద్ధముగా జీవిస్తు నీ కట్టడలు అనుసరించి నడవడానికి సహాయము చేయుమని యేసు నామములో అడుగుతున్నాము తండ్రీ. ఆమెన్!

They shall become one flesh
**Christian Marriage Bureau**
a part of
**SAM KUMAR INTERNATIONAL MINISTRIES**

CHRISTIAN MARRIAGE BUREAU
SAM KUMAR INTERNATIONAL MINISTRIES

క్రైస్తవ వివాహ సంబంధాల పరిచయం
మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?
మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?

అయితే మమ్ములను సంప్రదించండి.

దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజ్ బ్యూరోను సంప్రదించండి.

మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.

మా ప్రత్యేకతలు :
- మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
- ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
- మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
- విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత

పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు Whatsapp చేయండి.

SAMKUMAR INTERNATIONAL MINISTRIES

www.samkumar.org.in

**ఇద్దరు లేక ముగ్గురు!**

నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సినిమాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కడు దౌర్భాగ్యమంటున్నారు దేవుని వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు - బ్రదర్ వై.కనకరాజు, హోలీ బైబిలిసిస్ట్.

Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota,
Chairman, LWT College.



LIVING WORD
Theological College
Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL

# స్మార్ట్‌గా...!



దేవుడు మనుషులు 'స్మార్ట్'గా ఉండాలను కుంటే.. మనుషులేమో 'స్మార్ట్ గా' ఫోన్ తదితర వస్తువులను తయారు చేస్తున్నారు. తాము స్మార్ట్‌గా ఉండుట అసాధ్యమన్నట్లు తమ ప్రవర్తనలో కనబరుస్తున్నారు అని అర్థమొచ్చెట్లు ఓ ప్రసంగంలో చెప్పారు యంగ్ హోలీటీం అధినేత డా.జాన్ వెస్లీ.

పై మాటలకు కాస్త వివరణ విశాఖలోనున్న రెవ.కుమార్‌దాస్ ఇలా ఇచ్చారు. రెవ.కుమార్‌దాస్ ఇచ్చిన వివరణేంటో చదివేయండి మరి!

## స్మార్ట్‌గా ఉండాలనుకుంటున్నారా?

సమకాలీన సమాజంలో స్మార్ట్ అనే పదం పరిపాటిగా వాడుతున్నారు. రాజకీయనాయకులు, అధికారులు మొదలు సామాన్య వ్యక్తుల నోళ్లలో సహితం నానుతున్న మాట. ఎవరు ఎలా ఉన్నా, అన్నా, క్రైస్తవులు ఎలా స్మార్ట్‌గా ఉండాలి అనే భావంతో పెల్లుబికిన ఈ వ్యాసం క్రైస్తవులకు మాత్రమే గాక సర్వసమాజానికి ఉపయుక్తమైతే వ్యాస రచయితకు అంతకు మించి మరేం కావాలి.



ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు; పరలోక రాజ్యం వారిది. దు:ఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు. సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతం త్రించుకొందురు. నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు. కనికరము గలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు. హృదయశు ద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు. సమాధానపరచువారు ధన్యులు; వారు కుమారులనబడుదురు. నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది. నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. - మత్తయి 5:3-11

యేసు మాటలలో ఎవరు స్మార్ట్ అనేది అంతర్గతంగా దర్శనమిస్తుంది. ధన్యులు అనే మాట బదులు స్మార్ట్ చేర్చి చదవండి, తరించండి!

### స్మార్ట్‌గా సంచరించడానికి సవాళ్ళు - పది :

### స్మార్ట్ చర్చ్

1. దర్శనము కలిగిన సంఘం
2. దర్శనాన్ని సాధించే దారులు కలిగిన సంఘం
3. సాక్ష్యం కలిగిన సంఘం
4. పరిచారకులను నియమించే సంఘం
5. జీవించుచున్న సంఘం
6. సేవకులను పంపే సంఘం
7. మాదిరికరమైన సంఘం
8. క్రైస్తవేతరులకు సువార్తనందించే మార్గాలు కనుగొనే సంఘం
9. స్త్రీలను గౌరవించే సంఘం
10. ఆరోగ్యకరమైన సంఘం

### స్మార్ట్ పాస్టర్ (తీతు 1:6-9)

1. అవిధేయుడు కానివాడు
2. ముక్కోపి కానివాడు
3. దుర్లాభము అపేక్షించనివాడు
4. అతిథి ప్రియుడు
5. సజ్జన ప్రియుడు
6. స్వస్థబుద్ధికలవాడు
7. ఆశానిగ్రహము కలవాడు
8. హితబోధ విషయమై జనులను హెచ్చ రించువాడు
9. ఎదురాడువారి మాటలను ఖండించువాడు
10. ఉపదేశమునను సరించిన బోధను చేపట్టువాడు

### స్మార్ట్ క్రీస్టియన్

(సామెతలు 14:15-35)

1. వివేకవంతుడు
2. త్వరగా కోపపడనివాడు
3. తన పొరుగువానిని ప్రేమించువాడు
4. బీదలను కటాక్షించువాడు
5. మేలు కలిగించువాడు
6. వట్టిమాటలు కట్టిపెట్టువాడు
7. నిజము పలుకువాడు
8. యెహోవాయందు భయభక్తులు కలవాడు
9. సాత్వికుడు
10. బుద్ధిగలవాడు

### స్మార్ట్ ఇవాంజిలిజం

1. జాలరివలె చేపలున్నచోటికి వెళ్ళు
2. చెప్పింది చెయి
3. క్రైస్తవేతరులను క్రీస్తువైపు నడిపించు
4. సువార్తీకరణలో క్రొత్త విధానాలనుఅనుసరించు
5. సాక్ష్యాలు సహకరిస్తాయి
6. ఇతర మతాలను విమర్శించకు
7. సాధారణ భాష వాడు
8. మంచి సంబంధ బాంధవ్యాలు కలిగి ఉండు
9. అవతలివ్యక్తిని చేరుటకు వారధిని నిర్మించు
10. ఆత్మీయ, భౌతిక అవసరతలను తీర్చు

**"... ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి"**

- రోమా 10:15

ప్రతి క్రైస్తవుడు సువార్త పనిలో నిమగ్నమై స్మార్ట్‌గా సమాజంలో సంచరించుట ఎంత మేలు, ఎంత మనోహరం!!



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.